క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జోగిపేట(అందోల్): అన్నాసాగర్‌లోని 132కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఐదు 33కేవీ ఫీడర్‌ల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ (ఆపరేషన్) శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 33కేవీ జోగిపేట, చిట్కుల్, గడిపెద్దాపూర్, డాకూర్, లక్ష్మీసాగర్ ఫీడర్‌ల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని చెప్పారు. ఉ. 11 గంటల నుంచి సా. 5 గంటల వరకు 132కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతు పనులు జరుగుతాయన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరంతో లబ్ధి


పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

సంగారెడ్డి టౌన్ : సంగారెడ్డిలోని లాల్ సాబ్ గడ్డలో మేడ్వాన్ అడ్వాన్స్ స్వచ్ఛంద సంస్థ ఎంఎన్ఆర్ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కార్గో సేవల తనిఖీ


తనిఖీ చేస్తున్న మహ్మదోద్దీన్ ఇసాక్

నారాయణఖేడ్: కార్గో పార్శిల్ సేవలను శుక్రవారం ఆర్టీసీ జిల్లా కార్గో లాజిస్టిక్ ఏటీఎం మహ్మదొద్దీన్ ఇసాక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, కార్గో పార్శిళ్లను పరిశీలించారు. స్థానిక కార్గో ఇన్‌చార్జి సంతోష్‌కుమార్‌ను అడిగి కార్గో పార్శిళ్ల, డెలివరీ వివరాలు తెలుసుకున్నారు. హైదరాబాద్‌కు కార్గో పార్శిల్ డోర్ డెలివరీ సేవలను ఇక్కడి నుంచి పంపించాలనుకుంటే ఖేడ్ జంట గ్రామం మంగల్‌పేట్‌లోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఉన్న కార్గో సేవల కార్యాలయంలో బుక్ చేయవచ్చని తెలిపారు.

సామూహిక కుంకుమార్చన


వరలక్ష్మీ వ్రతాలు చేస్తున్న మహిళలు

హత్నూర(సంగారెడ్డి): హత్నూర మండలం దౌల్తాబాద్‌లోని మాణిక్ ప్రభు ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా శుక్రవారం సామూహిక లక్ష్మీపూజ, కుంకుమార్చన పూజలు నిర్వహించినట్లు ఆలయ పూజారి మాణిక్ శర్మ తెలిపారు. సామూహిక వరలక్ష్మీ వ్రతాలు, కుంకుమార్చనలు చేయడం వల్ల ఎంతో శుభం కలుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం ధనుర్మాసం శుక్రవారం సామూహిక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేశారు.

ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అనిల్‌కుమార్



నారాయణఖేడ్: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఖేడ్‌కు చెందిన అనిల్‌కుమార్ ఎన్నికయ్యారు. సిద్దిపేటలో నిర్వహించిన సంఘం రాష్ట్ర 43వ మహాసభల్లో భాగంగా రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ విద్యార్థులు, విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ఆలయ నిర్మాణానికి విరాళం


విరాళాన్ని అందజేస్తున్న ఎల్లాగౌడ్

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాభివృద్ధికి శుక్రవారం రూ.25,111లను కొత్తఈడిగి ఎల్లాగౌడ్ విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణంలో భాగస్వాములైన ఎల్లాగౌడ్‌ను ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు.

నిద్దరోతున్న నిఘా నేత్రాలు

పట్టణంలో చోరీలు, నేరాల సంఖ్యను తగ్గించాలని ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు నిద్రపోతున్నాయి. పట్టణాలు, గ్రామాలు తేడా లేకుండా చాలాచోట్ల వీటిని ఏర్పాటు చేశారు. ప్రధానంగా పోలీసుల ప్రోద్బలంతో షాపుల యజమానులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ కెమెరాలు పూర్తిగా మూలనపడ్డాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు సీసీ కెమెరాలను మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

- కొరవడిన పోలీసుల పర్యవేక్షణ
- పట్టించుకోని పోలీసులు

సంగారెడ్డి క్రైమ్: ప్రస్తుత ఆధునికయుగంలో సీసీ కెమెరాల ప్రాముఖ్యత పోలీస్‌శాఖకు ఎంతో ఉపయోగకరం. సీసీ కెమెరాలు లేని ఇల్లు, కాలనీలు, కార్యాలయాలు ఉండవు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని పోలీసు ఉన్నతాధికారులు చెబుతుంటారు. కానీ పట్టణంలోని వివిధ కాలనీలు, వార్డుల్లో ముందస్తుగా సీసీ కెమెరాల్లో ఏర్పాటు చేశారు. ఆయా ప్రాంతాల్లో ప్రజా


పట్టణ ట్రాఫిక్ సీఐ రమేష్

ప్రతినిధులు, దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటే చేశారు. విస్తరిస్తున్న జనాభా ఆధారంగా సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో ముఖ్యం. పట్టణ పోలీసులకు అవేవీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పట్టణ స్టేషన్ పరిధిలో లక్షల రూపాయల వ్యయంతో ప్రజల శాంతి భద్రత దృష్ట్యా కెమెరాలు ఏర్పాటు చేశారు. పట్టణంలో రోజురోజుకు పారిశ్రామికంగా, జనాభా ప్రాతిపదికన ఎంతో విస్తరిస్తుంది. దీంతో రోజు ఏదో ఒక చోట దొంగతనాలు జరుగుతున్నాయి.

నిర్వహణ లోపంతోనే ఇబ్బందులు..

నిర్వహణ లోపం కారణంగా పట్టణంలో ఒక కెమెరా కూడా పనిచేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటీవల జిల్లా కోర్టు ఆవరణలో జరిగిన బైక్ దొంగతనాన్ని పరిశీలించేందుకు ప్రయత్నించగా పోలీసులకు ఆయా కాలనీలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో, ప్రైవేట్ వ్యక్తులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలుపై ఆధారపడాల్సి వచ్చిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పోలీస్


పట్టణంలో పూర్తిగా వినియోగంలో లేని నిఘా నేత్రం

ఉన్నతాధికారులు, ఇతర శాఖ అధికారులు పట్టణంలో సీసీ కెమెరాలు పనిచేసేలా, చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ రమేష్ మాట్లాడుతూ.. పట్టణంలోని సీసీ కెమెరాలు కొన్ని చోట్ల పనిచేయకపోవడం వాస్తవమేనని తెలిపారు. వివిధ ప్రభుత్వశాఖల సమన్వయంతో సీసీ కెమెరాలు మరమ్మతులు చేయించి, త్వరగా పనిచేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

అమిత్ షాను పదవి నుంచి బర్తరఫ్ చేయాలి


నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

సంగారెడ్డి ఎడ్యుకేషన్: అమిత్ షాను పదవి నుంచి తొలగించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మల్లేశం డిమాండ్ చేశారు. అంబేడ్కర్‌పై అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యాలను ఖండిస్తూ శుక్రవారం సామాజిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంగారెడ్డిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ.. భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి దేశ హోంశాఖ మంత్రిగా పనిచేస్తున్న అమిత్ షా నిండు రాజ్యసభలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై సరికాదన్నారు. అంబేడ్కర్ పీడిత వర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. బీజేపీ అంబేడ్కర్‌కి నివాళులర్పిస్తూనే అంబేడ్కర్ వాదాన్ని, రాజ్యాంగాన్ని లేకుండా చేయాలని చూస్తున్నారన్నారు. రాజ్యాంగం స్థానంలో మనువాదాన్ని తీసుకురావాలని చూస్తున్నారని.. ఎట్టి పరిస్థితుల్లోనూ వాళ్ల కుట్రలను సాగనివ్వమని హెచ్చరించారు. కార్యక్రమంలో దళిత సామాజిక ప్రజా ఉద్యమనాయకులు బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి అశోక్, ప్రముఖ న్యాయవాది రామారావు ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఇమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీఏలో విద్యార్థిని ప్రతిభ

జహీరాబాద్ టౌన్: ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఏఐ సీఏ) ప్రకటించిన తుది పరీక్ష ఫలితాల్లో జహీరాబాద్‌కు చెందిన చిద్రి లిఖిత సత్తా చాటింది. నవంబర్‌లో జరిగిన సీఏ పరీక్షల ఫలితాలు ఐసీఏఐ గురువారం విడుదల చేసింది. పట్టణానికి చెందిన వ్యాపారి చిద్రి హనుమాన్ కుమార్తె లిఖిత ఆల్ ఇండియా లెవెల్‌లో 37వ ర్యాంక్ సాధించింది. ఈ మేరకు శుక్రవారం ఆమెను ఎమ్మెల్యే మాణిక్‌రావు సన్మానించారు. దేశస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి జహీరాబాద్‌కు గర్వకారణమన్నారు. చదువుతోనే మంచి భవిష్యత్ ఉందని, లిఖితను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సీఏ కోర్సుపై ఆసక్తి ఉన్నవారికి తన వంతు సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ నాయకులు నామ రవికిరణ్, తులసీదాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.


లిఖితకు జ్ఞాపికను అందజేస్తున్న ఎమ్మెల్యే

మహిళల రక్షణ కోసమే షీటీం

ఎస్ఐ ఆసిఫ్ అలీ

పటాన్‌చెరు టౌన్: మహిళలు, విద్యార్థుల రక్షణకు షీటీంలు ఉన్నాయని పటాన్‌చెరు ఎస్ఐ ఆసిఫ్‌అలీ అన్నారు. శుక్రవారం మండలం ముత్తంగిలోని మహాత్మాజ్యోతి బాపూలే వసతి గృహంలో విద్యార్థులకు షీటీం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. షీటీం బృందాలు బస్టాండ్‌లో విద్యా సంస్థల వద్ద మఫ్టీలో తిరుగుతూ మహిళలకు రక్షణ కల్పిస్తున్నారని తెలిపారు. అత్యవసర సమయాల్లో విద్యార్థులు డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. సైబర్‌క్రైమ్ జరిగిన వెంటనే 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, పోలీసులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ ఆసిఫ్‌అలీ

వాహనాల తనిఖీ


డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో ఎస్ఐ

ఝరాసంగం(జహీరాబాద్): వాహనదారులు నియమ నిబంధనలు పాటించాలని ఎస్ఐ నరేష్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కప్పాడ్ చౌరస్తాలో వాహనాల తనిఖీ చేపట్టారు. అలాగే, బ్రీత్ ఎనలైజర్‌తో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి, హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వీరకుమార్, రమేష్, శ్రావణి, తుకారాం, వంశీకృష్ణ పాల్గొన్నారు.

ముమ్మరంగా సీసీ రోడ్ల నిర్మాణం

నారాయణఖేడ్: నారాయణఖేడ్ జంట గ్రామం మంగల్‌పేట్‌లోని పలు కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణం పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. చాలా కాలనీల్లో అంతర్గతంగా మట్టి రోడ్లుగా ఉండడంతో వర్షాకాలంలో ఆయా కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆయా కాలనీల్లో సీసీ రోడ్ల కోసం రూ.20లక్షలు మంజూరు చేయించి... వారం రోజులుగా పనులు కొనసాగుతున్నాయి. పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్‌సేట్ పర్యవేక్షిస్తునారు. దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులు దూరం కానున్నాయని ఆయాకాలనీల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.


కొనసాగుతున్న సీసీ రోడ్ల పనులు

బాధిత కుటుంబానికి అండ

జిన్నారం (పటాన్‌చెరు): ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుడి కుటుంబాన్ని పరిశ్రమ యాజమాన్యం ఆదుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి అన్నారు. బొల్లారం పారిశ్రామిక వాడలోని ఎక్సెల్ రబ్బర్ లిమిటెడ్ పరిశ్రమలో పనిచేసే కార్మికుడు కడారు కిషన్ (38), పరిశ్రమ పని నిమిత్తం బయటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చంద్రారెడ్డి, జైపాల్‌రెడ్డి పరిశ్రమ యాజమాన్యంతో చర్చించి బాధిత కుటుంబానికి 25 లక్షల నష్టపరిహారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. యాజమాన్యం ముందుకు వచ్చి నష్టపరిహారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు మునీర్, స్థానిక నాయకులు భాస్కర్ రెడ్డి, శంకర్, శ్రీనివాస్, యువజన నాయకులు బషీర్, బాధితులు, పరిశ్రమ ప్రతినిధులు స్థానికులు పాల్గొన్నారు.


పరిశ్రమ యాజమాన్యంతో చర్చిస్తున్న నేతలు

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

కల్హేర్(నారాయణఖేడ్): మండలంలోని ఖానాపూర్(కె)లో మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి శుక్రవారం సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేశారు. ఖేడ్ మండలం సంజీవన్‌రావుపేటకు చెందిన భూపాల్‌కు చెక్కును అందజేశారు. కల్హేర్‌లో మనూర్ నింగమ్మ, ఖానాపూర్(కె)లో శాంతపురం విఠవ్వ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ ఆత్మ చైర్మన్ రాంసింగ్, గోపాల్‌రెడ్డి, ప్రశాంత్ సాగర్ పాల్గొన్నారు.

ఘనంగా ఎల్లమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం

జిన్నారం (పటాన్‌చెరు): జిన్నారం మండలం జగంపేట ఎల్లమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ద్వితీయ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మదయతో మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, నరేందర్ గౌడ్, శంకరప్ప, గోవర్ధన్ రెడ్డి, వీరారెడ్డి, భాస్కర్, ప్రవీణ్, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


వార్షికోత్సవ వేడుకల్లో రవీందర్ గౌడ్


రాయికోడ్(అందోల్): నివాళులర్పిస్తున్న జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ అంజయ్య


సదాశివపేట: శాంతినికేతన్ ఉన్నత పాఠశాలలో..


జిన్నారం (పటాన్‌చెరు): మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఆర్థిక సంస్కర్తకు నివాళి

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపై జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఆయన చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మచ్చలేని రాజనీతిజ్ఞుడని, దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేశారని కొనియాడారు.


పటాన్‌చెరు టౌన్: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి


జహీరాబాద్ టౌన్: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు, శివకుమార్


పటాన్ చెరు : సంతాపం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

సంక్షిప్త వార్తలు

◆ **కుర్చీల వితరణ**

జిన్నారం (పటాన్‌చెరు): బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పెన్షన్‌దారులకు మున్సిపల్ బీజేపీ శాఖ అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి అండగా నిలిచారు. ప్రతినెలా పెన్షన్ కోసం కార్యాలయానికి వచ్చే వృద్ధులు, వికలాంగులు గంటల తరబడి వేచి ఉండడం గమనించి సొంత నిధులతో 100 కుర్చీలను అందజేశారు. ఆనంద్ కృష్ణారెడ్డికి స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పెన్షన్‌దారులు, స్థానికులు పాల్గొన్నారు.

◆ **నూతన కమిటీ ఎన్నిక**



హత్నూర(సంగారెడ్డి): హత్నూర మండలంలోని దౌల్తాబాద్‌లో అంబేడ్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షుడు పిల్లమొల్ల అనిల్ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా జనగామ నర్సింలు, కార్యదర్శి శ్రీకాంత్, ఉప కార్యదర్శిగా మహేష్, కోశాధికారి దుర్గేష్, ఉప కోశాధికారి మహేందర్, సలహాదారులు సిద్ధార్థ, పబ్లిసిటీ సభ్యులు, సురేష్, మహేష్, సభ్యులుగా అనిల్‌కుమార్, నాగేందర్, శ్రవణ్, సందీప్, సతీష్, అభిలాష్, గణేష్ , నందు, ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మాజీ అధ్యక్షుడు జోగయ్య తెలిపారు. నూతనంగా ఎన్నుకున్న అధ్యక్షుడు అనిల్ మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో అధ్యక్ష పదవి ఇచ్చినందుకు పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు చేశారు. అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

◆ **మల్లన్న జాతరకు రండి**



పటాన్‌చెరు టౌన్: జనవరి 4, 5 తేదీల్లో ఆల్విన్ కాలనీలోని భ్రమరాంబ కేతకీ రేణుక ఎల్లమ్మ సమేత మల్లికార్జున స్వామి జాతరకు హాజరు కావాలని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మల్లేష్ యాదవ్, వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

◆ **నూతన నియామకం**

సదాశివపేట(సంగారెడ్డి): ఏఐటీయూసీ ఆటో డ్రైవర్ల యూనియన్ మండల నూతన అధ్యక్ష కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటో డ్రైవర్ల సమావేశంలో నూతన అధ్యక్ష కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వడ్ల శేఖర్, ఉపాధ్యక్షుడిగా పట్ల ప్రభు, కార్యదర్శిగా ఇస్మాయిల్, సహ కార్యదర్శులుగా శేఖర్‌గౌడ్, బ్రహ్మం, కోశాధికారిగా వీరన్నలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు శంకరప్ప, రమేష్‌లు, ఆటోయూనియన్ నాయకులు ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

◆ **బోర్గి గ్రామం సందర్శన**



కంగ్టి (నారాయణఖేడ్): కంగ్టి మండలం బోర్గి గ్రామాన్ని భక్తుల కోరిక మేరకు పూరీ జగన్నాథ ఆలయ ప్రధాన అర్చకులు పండామహరాజ్ శుక్రవారం సందర్శించారు. గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామస్తులు ఆయనను దర్శించుకున్నారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి పటోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి ఆయనను పూలమాలతో సన్మానించి, ఆశీస్సులు పొందారు. పండా మహరాజ్ భక్తులకు ఆధ్యాత్మిక ప్రవచనాలిచ్చారు.

◆ **నూతన క్యాలెండర్ ఆవిష్కరణ**



పటాన్‌చెరు: మండలంలోని కీర్బీ పరిశ్రమ ఐఎన్‌టీయూసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాధవ రావు, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

రావిఆకుపై మన్మోహన్ చిత్రం



నారాయణఖేడ్: ఆర్థికవేత్తగా, ఆర్బీఐ గవర్నర్‌గా , రాజ్యసభ సభ్యుడిగా, ఆర్థికశాఖ మంత్రిగా, ప్రధానమంత్రిగా మన్మోహన్‌సింగ్ భారతదేశానికి చేసిన సేవలు మరువలేనివి. ఆయన మరణం దేశానికి తీరనిలోటు. ఆయన ఆత్మకు శాంతికలగాలని కోరుకుంటూ సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌కు చెందిన పత్రచిత్రకారుడు గుండుశివకుమార్ రావిఆకుపై ఆయన చిత్రాన్ని మలచి నివాళులర్పించారు.

పెన్సిల్ ఆర్ట్‌తో నివాళి



కల్హేర్(నారాయణఖేడ్): సిర్గాపూర్ మండలం కడ్పల్ గ్రామానికి చెందిన మూగ ఆర్టిస్టు ఆగమప్ప శుక్రవారం పెన్సిల్ ఆర్ట్‌తో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రాన్ని గీసి నివాళులర్పించారు. 2004 నుంచి 2014 వరకు దేశ ప్రధానిగా పనిచేసి ఆర్థిక వేత్తగా గుర్తింపు పొందారని గుర్తు చేశారు. మన్మోహన్‌సింగ్ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆకాంక్షించారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
కె. చంద్రారెడ్డి -9912220353
కె. సంగారెడ్డి -9010294400